క్లుప్తంగా

బీసీ సింహ గర్జన సభకు తరలిరండి



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో ఈనెల 10న నిర్వహించనున్న 'బీసీ సింహ గర్జన' సభకు బీసీ కుల సంఘాల సభ్యులు తరలిరావాలని సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. నగరంలోని కేర్ కళాశాలలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని పార్టీలు బీసీలకు కనీసం 60% టికెట్లు ఇవ్వాలి అనే నినాదంతో సభను జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ నిర్వహిస్తున్నారని అన్నారు. నాయకులు కరిపె రవిందర్, వినోద్ కుమార్, దేవేందర్, శంకర్, చంద్రమోహన్, శ్రీలత, సంజీవ్, స్వామి, లక్ష్మీనారాయణ రాజు, బాలన్న, అశోక్ కుమార్, జయ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని బహుజన సమాజ పార్టీ(బీఎస్పీ) కార్యాలయంలో శనివారం ఛలో కలెక్టరేట్ గోడపత్రులను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 11న ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి బీఎస్పీ నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు. అర్బన్ ఇన్‌చార్జి సీరడీ లక్ష్మణ్, నాయకులు షకీల్‌హైమాద్, శామ్,మల్లేష్,జాఫర్,శృతి,అరుణ్ పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి



ఖలీల్‌వాడి: బీడీ కార్మికులకు జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో నిర్వహించే 'మహా ధర్నా'ను బీడీ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ (బీఎల్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ పేర్కొన్నారు.నగరంలోని యూనియన్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. నాయకులు మధు, రాజు, సబ్బని లత పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి



నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీం కోర్టు ఉత్తర్వులను అనుసరించి సమానపనికి సమాన వేతనం చెల్లించాలని అతిథి అధ్యాపకులు డిమాండ్ చేశారు. నగరంలోని తిలక్‌గార్డెన్‌లో శనివారం వారు సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అతిథి అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రంజిత్, జనరల్ సెక్రటరీ మౌనిక, ఉపాధ్యక్షుడు మహేశ్ మాట్లాడారు. తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. నాయకులు సంతోష్, సవిత, గంగాధర్, సురేష్‌రెడ్డి, రామ్‌మోహన్, సంగీత, దిలీప్ పాల్గొన్నారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం



బాల్కొండ: మండలంలోని నాగాపూర్ గ్రామంలో ఆదివాసీ నాయక పోడు, విశ్వబ్రాహ్మణ, మున్నూరుకాపు సంఘ సభ్యులు శనివారం మంత్రి ప్రశాంత్‌రెడ్డికి అండగా ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేసి సర్పంచ్ పెంటు లింబన్నను అందజేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నేడు డ్రైవింగ్ లైసెన్స్ మేళా ప్రారంభం

బోధన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఎమ్మెల్యే షకీల్ ప్రారంభించనున్నారని బీఆర్ఎస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని 18 నుంచి 30ఏళ్ల వయస్సు ఉన్న వారు ఈ నెల 25వరకు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి



నగరంలోని ఆర్టీసీ కార్యాలయంలో..



జెడ్పీ కార్యాలయంలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

తెయూ(డిచ్‌పల్లి)/సిరికొండ/నిజామాబాద్‌నాగారం/ఖలీల్‌వాడి/నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం తెలంగాణ వైతాళికుడు, ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. నగరంలోని జెడ్పీ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ రీజియన్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆర్ఎం జానీరెడ్డి, డిపో మేనేజర్ ఆనంద్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే తెలంగాణ రచయితల సంఘం, బీఆర్ఎస్‌వీ, తెయూ బీసీ సంఘం ఆధ్వర్యంలోనూ కాళోజీ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ సాహిత్యానికి, తెలంగాణ ఉద్యమానికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు కాళోజీ అని పేర్కొన్నారు.



తెయూలో..



సిరికొండలో..



నగరంలో..

శ్రద్ధానంద్ గంజ్ రైల్వేగేట్‌ను తెరిపించండి

నగరంలోని రైల్వేస్టేషన్ తనిఖీకి వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌కు రైల్వేగేట్ పరిరక్షణ కమిటీ సభ్యులు శనివారం వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని శ్రద్ధానంద్ గంజ్ వద్ద ఉన్న రైల్వేగేట్‌ను ముందస్తు సమాచారం లేకుండా 15 రోజులుగా మూసివేయటంతో అక్కడి ప్రజలు, పాదచారులు, చిన్న వ్యాపారస్తులు, రిక్షాకార్మికులు, ఆటోడ్రైవర్లు, హమాలీలు, కూలీలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తిరిగి రైల్వేగేట్‌ను తెరిపించాలని వారు కోరారు. దీనిపై జీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ కోకన్వీనర్ ఆదె ప్రవీణ్ కుమార్, రైల్వే గేట్ పరిరక్షణ కమిటీ సభ్యులు కోనేరు సాయికుమార్, బుస్సాపురం అశోక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జీఎంతో మాట్లాడుతున్న నాయకులు

రాజ్యాంగ రక్షణకు ఉద్యమించాలి

నిజామాబాద్‌నాగారం: దేశంలో కులాలు, మతాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఐక్యంగా ఉద్యమించాలని జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు నర్రా రామారావు తెలిపారు. జిల్లాకేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ హాల్‌లో శనివారం వేదిక ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం' పై వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు, ప్రతినిధులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి మత, కుల తత్వానికి వ్యతిరేకంగా యువత, విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, టివి రావు, రామ్ మోహన్‌రావు, శంకరయ్య, స్వరాజ్యలక్ష్మి, రామబ్రహ్మం, వివి ప్రసాదరావు, నాగరాజుగౌడ్, గంగాకిషన్, విజయానందరావు, సుదర్శన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేవీవీ జాతీయ నాయకుడు డాక్టర్ బ్రహ్మారెడ్డి

నియామకం



పెద్దోళ్ల గంగారెడ్డి

సుభాష్‌నగర్: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారీగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ల గంగారెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియమించారు. గంగారెడ్డి గతంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా భూస్సా అంజనేయులు, అధ్యక్షులుగా తోట రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అబ్బాపూర్ రవీందర్, కోశాధికారిగా బాసెట్టి సురేష్ కుమార్, ముఖ్య సలహాదారుగా ఆకుల ప్రసాద్ ఎన్నికయ్యారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు



సుభాష్‌నగర్: బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు శనివారం ఆయన హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. నాయకులు యెండల సురేష్, సాగర్, అభిలాష్, ప్రకాశ్, లడ్డు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి పందిమడుగు గ్రామానికి చెందిన బందెల గంగాధర్ దంపతులు రూ.లక్ష అందజేశారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

సంక్షిప్తం

ఎల్‌వోసీ అందచేత

సిరికొండ: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి శనివారం రూ.లక్ష యాభైవేల ఎల్‌వోసీని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పోత్నూర్‌కు కేంద్ర సెక్షన్ అధికారులు



సిరికొండ: మండలంలోని పోత్నూర్ గ్రామానికి కేంద్ర సచివాలయ సెక్షన్ అధికారులు శనివారం వచ్చారు. గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, వాటి ద్వారా ప్రజలకు ఏవిధమైన సేవలు అందుతున్నాయి అనే విషయాలను పరిశీలించడానికి వీరు వచ్చినట్లు ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ తెలిపారు. సర్పంచ్ దర్శనం మంజుల బాలయ్య వారికి స్వాగతం పలికారు. ఉపసర్పంచ్ మహేష్, ఐకేపీ ఏపీఎం సత్యానంద్, సీసీ నర్సయ్య తదితరులు ఉన్నారు.

మునిపల్లిలో హరితహారం



జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ మహిళా కళాశాలలో శనివారం ప్రగతి సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలతో పాటు ఆకు కూరలు, కూరగాయల మొక్కలను నాటారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ రంజీత్‌కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నిజామాబాద్ రూరల్/మోపాల్: మోపాల్ మండలంలోని ముదక్‌పల్లిలో, రూరల్ మండలంలోని కాలూర్, ఖానాపూర్ గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసానిచ్చారు. కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, కొర్వ రాజేందర్, బాగారెడ్డి, నర్సరెడ్డి, లచ్చారెడ్డి, శ్రీనివాస్, నెహ్రూ, సాయిలు, పోశెట్టి, మేస్త్రి నారాయణ పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



ఇందల్వాయి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం హాకీ క్రీడలో శిక్షణ పొందుతున్న 40మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులను సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. నిధులను సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ బాపురావు సమకూర్చారు.

5సీ ప్రోగ్రాంపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని నాందేవ్‌వాడలోగల బీసీ బాలుర హాస్టల్‌లో శనివారం లయన్స్ సహరా ఆధ్వర్యంలో విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసే 5సీ కార్యక్రమంపై అవగాన కల్పించారు. జోన్ చైర్మన్ ఉదయసూర్యభగవాన్, కార్యదర్శి వివేకానంద్, వార్డెన్ బాలకృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

జిల్లా వాసికి బాల సాహిత్య అవార్డు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్‌కు చెందిన రచయిత దారం గంగాధర్ బాల సాహిత్య అవార్డు అందుకున్నారు. సిద్దిపేట్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం పెందోట బాల సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన కీర్తి పురస్కార గ్రహీత, బాల సాహితీవేత్త సంగన్నభట్ల చిన్నరామకిష్టయ్య, దారం గంగాధర్‌కు అవార్డును అందజేశారు. జిల్లా కవులు, రచయితలు ఉన్నారు.

లోక్ అదాలత్‌లో 1,408 కేసులు పరిష్కారం

బోధన్: పట్టణంలోని కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఐదవ జిల్లా అదనపు న్యాయమూర్తి రవికుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రూబిన ఫాతిమా నేతృత్వంలో 1,408 కేసులు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు.

మరమ్మతులు చేసినా అంతే!



ఎన్టీఆర్ చౌరస్తా రోడ్డుపై ఏర్పడిన గుంత..



కంఠేశ్వర్ చౌరస్తాలో ..

- గుంతలమయంగా నగర రోడ్లు
- ఇబ్బందుల్లో వాహనదారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలో రోడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. ప్రభుత్వం పెద్ద ఎత్తున రోడ్ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నా.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయి. దీంతో ఏళ్లపాటు ఉండాల్సిన రోడ్లు కొన్ని రోజులకే అధ్వానంగా మారుతున్నాయి. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడం, కొంతమంది అధికారులు కమీషన్లకు కక్కుర్తి పడడంతో రోడ్లలో నాణ్యత లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గుంతలమయంగా మారిన రోడ్లతో నగర ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతూ, రాకపోకలు సాగిస్తున్నారు.

పర్యవేక్షించని అధికారులు..

నగరంలో ప్రధాన రహదార్లను అందంగా మార్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది. అయితే ఇటీవల కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారు. ఈక్రమంలో జులై, ఆగస్టు నెలల్లో కురిసిన వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రధాన రహదారుల్లో గుంతలు ఏర్పడ్డాయి. వీటిని పూడ్చడానికి సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లతో తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టారు. మళ్లీ ఈ నెలలో కురిసిన వర్షాలతో రోడ్ల పరిస్థితి మొదటికి వచ్చింది. మరమ్మతులు చేపట్టినా, రోడ్లు అధ్వానంగా మారడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను నాణ్యతగా చేయించాలని, పనులను పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది





ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు.. వైష్ణవి రెసిడెన్సీ ఆధ్వర్యంలో..

- లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు
- క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నిజామాబాద్ రూరల్: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గట్టమనేని బాబురావు పేర్కొన్నారు. మాధవ్‌నగర్ గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 125 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. క్లబ్ గవర్నర్ వీరలక్ష్మి, జిల్లా చెర్మన్ కృష్ణ మోహన్,పూర్వ క్లబ్ సభ్యులు భసవేశ్వర్, విరేశం, జనార్ధన్‌రెడ్డి,రామకృష్ణ పాల్గొన్నారు.

గురువులు కూడా నిత్యవిద్యార్థులే..

నిజామాబాద్‌నాగారం: గురువులు కూడా నిత్య విద్యార్థులేనని ఇంటర్ విద్యాశాఖ అధికారి రఘురాజ్ పేర్కొన్నారు. నగరంలోని వినాయక్‌నగర్ వైష్ణవి రెసిడెన్సీలో శనివారం ఉత్తమ ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అధ్యక్షులు నిర్మల హృదయ, కార్యదర్శి కృష్ణారావు, కమిటీ సభ్యులు పద్మ, నాగేశ్వర రావు, అపార్టమెంట్ సభ్యులు రామ్మోహన్‌రావు, మధుసూదన్, మేరి పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అందజేత



ఖలీల్‌వాడి: నగరంలోని మూడో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ బాధితుడు ఇటీవల సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు శివ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు సెల్‌ఫోన్‌ను గుర్తించి శనివారం అతడికి అందజేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,900	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	56,147		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	10	20	దోసకాయ	20	40
దొండకాయ	12	24	ఆలుగడ్డ	15	30
బీర్నిసుకాయ	20	40	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	25	50
వంకాయ	12	24	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	30	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఖుషి 10.20; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి: 1.25,7.30; జవాన్(హిందీ): 4.20,10.30
స్క్రీన్-2	జవాన్(తెలుగు)-10.20,1.20,7.25; ఖుషి(తెలుగు)- 4.20,10.30
స్క్రీన్-3	జవాన్(హిందీ)- 10.10,1.30,7.40, 10.50; జవాన్(తెలుగు)- 4.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15
స్క్రీన్-2	జవాన్(హిందీ)-10.30,5.40,9.15; జవాన్(తెలుగు)-2.05
స్క్రీన్-3	జవాన్(తెలుగు)- 11.05; ఖుషి(తెలుగు)- 2.40,6.05; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి 9.30
స్క్రీన్-4	జవాన్(హిందీ)- 9.45; ది నన్-2(ఇంగ్లీష్)- 1.50,7.35; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి 4.25; ఖుషి -10.10
దేవి	ఖుషి
నటరాజ్	జవాన్(హిందీ)
లలితామహల్	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
విజయ్	జైలర్

పండుగలను ప్రశాంతంగా జరుపుకుందాం



బోధన్‌టౌన్(బోధన్): రానున్న వినాయక చవితి, మిలాద్ ఉన్నబీ పండుగలను ప్రశాంతంగా జరుపుకుందామని అదనపు డీసీపీ జయరాం అన్నారు. పట్టణ శివారులోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో శనివారం ఆయన డివిజన్ స్థాయి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినాయక నిమజ్జన శోభాయాత్ర, మిలాద్ ఉన్నబీ ర్యాలీలు ఒకే రోజున ఉన్నాయని దీనికి ఇరు వర్గాల వారు సహకరించాలని కోరారు. అకతాయిలు లేనిపోని పుకార్లు సృష్టిస్తే నమ్మవద్దని సూచించారు. శోభాయాత్ర రూట్‌లను, మిలాద్ ఉన్నబీ ర్యాలీ రూట్‌లను పోలీసులకు ఆయా కమిటీలు ముందుగా తెలియజేయాలని, దానికి తగ్గట్టు ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. ఆర్డీవో రాజాగౌడ్, ఇన్‌చార్జి ఏసీపీ రవిందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసీల్దార్ గంగాధర్, సీఐలు ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, జయేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.